## ఇచ్ఛాపురపు రామచంద్రం

# సేమువు




ఆటో దిగి- రూములో అడుగుపెట్టానో లేదో- "మాధవ్! మీకు టెలిగ్రామ్." అంటూ అందించాడు విశ్వం. ఎర్రటి ఆ కాగితాన్ని చూడగానే మొదట భయమూ.. ఆతరువాత ఆశ్చర్యమూ కలిగాయ్. ఆత్రంగా చదివాను.

"ఒక్కసారి వచ్చి వెళ్లు. చూడాలని ఉంది - సుగుణ."

"మీరిలా వెళ్లడమేమిటి, అలావొచ్చింది సీరియస్ కాదుకదా అని మీకు పంపేయత్నం చెయ్యలేదు. అదీకాక- ఫీల్డులో మీరెక్కడుం డేదీ తెలియదు కూడా!.."

అంటే.. ఈ టెలిగ్రాం వొచ్చి ఐదురోజులైపోయిందన్నమాట! ఐదురోజులు! హడావిడిగా - బ్యాగ్ సర్దసాగాను మళ్ళీ.

"ఏమిటంత కంగారు పడుతున్నారు? ఊరికే -రమ్మనే కదా? సుగుణ ఎవరు?"

"మీకు తెలియదు విశ్వం.. కొందరు-ఎంత సీరియస్ అయిన విషయాన్నయినా ఎదుటివారిని గాభరాపెట్టెయ్యకుండా ప్రశాంతంగా వ్యక్తం చేస్తారు. చిన్న బాధకి కూడా బిగ్గరగా అరచి గోలచేసేవారు కొందరయితే. పెద్ద బాధని కూడా కొంచెం కన్నీళ్లలో దాచుకుంటారు. సుగుణక్క రెండోకోవ మనిషి. మనం అర్థంచేసుకోవాలంతే..."

"ఎల్లుండి- మనకి పరీక్షలు ప్రారంభమౌతాయి..." గుర్తు చేశాడతను.

"జీవితాలంటే.. మనుషులంటే- ఏకువ కావు పరీక్షలు." పెట్టెలోంచి బట్టలుతీసి బ్యాగ్‌లో పెడుతున్నాను. లా పరీక్షలు నాకు అచ్చిరాలేదేమో.. ఏనాటినుంచో లా పూర్తి చేద్దామని సంకల్పం. ఎప్పటి కప్పుడే ఆటంకం.

"నేను మీకు చెప్పదగినవాడినికాను గానీ... మరోసారి ఆలోచించండి. ఈ ప్రయాణం యింత అర్జంటుగా అనవసరమేమో.. పరీక్షలయ్యాక..."

"ఇప్పటికే ఆలస్యమైందని నేను భయపడుతూంటే... విశ్వం! ప్లీజ్..కొంచెం డబ్బు.."

ఇచ్చాడు... ఒక నిట్టూర్పు విడిచాడు. హటాత్తుగా జ్ఞాపకం వచ్చింది నాకు.

"విశాఖపట్నంలో మంచి అనాస (పనాస) పళ్ళు దొరుకుతాయటగా?" అడిగింది అక్కయ్య- కిందటిసారి కలుసుకున్నప్పుడు.

"ఔను. సింహాచలం సంపెంగలూ-ప్రసిద్ధే. నువ్వు నాకొక మేనకోడలిని కంటావుగా...

చూడ్డానికి వొస్తూ తప్పకుండా తెస్తాను..." అన్నాను నేను.

స్టేషన్‌లో అనాసపళ్లూ సింహాచలం సంపెంగలూ తీసుకోవాలి. అక్కయ్యనిచూసి రెండేళ్ళు. బహుశా– నేనడిగినట్లు మెనకోడలిని కనివుంటుంది. అందుకేనేమో ఈ టెలిగ్రామ్.

రైలుకింక అరగంట కూడా వ్యవధిలేదు. ఉరుకులూ పరుగులూ. స్టేషన్ చేరుకున్నాను. బండి– కూతవేసి– కదులుతూంది. ప్లాట్ ఫారం మీద అరటి దొప్పలలోనూ...రాసులుగానూ... బంగారు రంగులో... సంపెంగలు! పక్కనే మరో బండిలో అనాసపళ్ళు... ముక్కలు... బంగారపు ముక్కల్లా... తేనె ఊరుతూ... కాని... నేనేం చేశానో నాకే తెలియదా క్షణంలో. తెలివొచ్చే సరికి రైలు పెట్టెలో ఉన్నాను... గేటు దగ్గర. నాకళ్ళల్లో కన్నీళ్ళు... నా కళ్ళ ముందు... వెనక్కిపోతున్న... సింహాచలం సంపెంగలు... అనాసపళ్ళు... రైలు వేగం పెరుగుతూంటే అవి అన్నీ ముద్దలాగ ఐపోతూ... పచ్చని ముద్ద... అస్పష్టంగా... అదృశ్యమయి పోయాయ్. ఇంకా ఆ కేకలు... "సంపెంగలు...సింహాచలం సంపెంగలు..." 'అనాసపనాస్... అనాసపళ్ళు...' ఏడుపొచ్చింది. ప్రాణంలాటి అక్కయ్య కోరిన అతి చిన్న కోరిక తీర్చలేక పోతున్నాను! ఆమె సంసారాన్ని చూడడానికి మొట్టమొదటిసారి వెళ్తూ– వొట్టిచేతులతో వెళ్తున్నాను! ప్చ్... మనిషి ఒక్కొక్కప్పుడెంత అసమర్థుడైపోతాడు పరిస్థితుల ముందర!

"కాళీ ఉందిగా... లోపలికి వచ్చి కూర్చోండి." ఎవరో ఉదారుడు.

"థాంక్స్..."వెళ్ళి కూర్చున్నాను.బ్యాగ్‌ని బెర్తు మీద పెట్టాను.

రైలు– మెల్లిగా పరుగెడుతోంది. నాకు భయం వేసింది. నేను ఆలస్యమౌతున్నానా? జరిగిన ఆలస్యం చాలక... అప్పుడూ ఇంతే ...సరిగ్గా అలాగే... కదిలే రైలులోకి ఉరికి ... వొద్దు... మళ్ళీ అలాగ పునరావృతం కాకూడదు ఈ సారి నేను అక్కయ్యని ఆనందంగా చూడాలి.

"చూడండి... దయచేసి...ఏ స్టేషన్‌లో అయినా సంపెంగలూ అనాసపళ్ళూ వొస్తే... చెబుతారూ?" పక్క అతన్ని కోరాను.

"వాల్తేరులో తీసుకోవచ్చండి..."

"నిజమే. కాని... వ్యవధి లేకపోయింది..."

"అలాగే. కాని... దొరకవేమో... చూద్దాం..."


త్రుళ్ళిపడ్డాను. దొరకవన్నమాట నాకు అపశ్రుతిలా వినిపించింది.

అరటి ఆకు!

రాము, రాధ ఎన్నికలలో పోటీ చేస్తూ చిన్న పందెం పెట్టుకున్నారు.

'నువ్వు ఓడితే నాకు ముద్దివ్వాలి. నేను ఓడితే నీకు ముద్దిస్తా' అన్నాడు రాము.

ఓ. యస్. బి.
ఏలూరు



టెలిగ్రామ్ ఆలస్యంగా అందడం... కళ్ళముందు కనిపిస్తున్నా సంపెంగలూ అనాసపళ్ళూ కొనలేకపోవటం... యిప్పటికే నాకేమిటో భయంగా ఉంది. ఏమిటీ రైలు? మరీ యింత నెమ్మదిగా వెళ్తుందేం, కాలం విలువా జీవితాల విలువా తెలుసుకోకుండా? అప్పుడూ యింతే. రైలు మెల్లగా... లేటుగా... పోనుకువొస్తూంది నాకు... అది జ్ఞాపకం వొస్తూంటే.

అక్కయ్య ఉత్తరం వ్రాసింది!... హైదరాబాదులో చిన్న ఉద్యోగం– ప్రయివేట్ కంపెనీలో దొరికి... నైట్ కాలేజిలో లా చదవవచ్చునన్న ఆశతో– మావూరు నుంచి వచ్చి అప్పటికి ఒకటిన్నర సంవత్సరాలు దాటుతోంది. అమ్మా నాన్నలకి అక్కయ్యా నేనే పిల్లలం. ఖర్చులు చేసి రిటైరవడాన నాన్న ఏమీ నిలవవేయలేకపోయాడు వరపి విరమణ సమయానికి. అదీ– అనుకున్న దానికంటే మూడేళ్ళ ముందుగా... అనుకోకుండా రిటైర్ కావలసి రావడంతో– ప్రణాళికలు తారుమారయ్యాయి. పరిస్థితులు మరీ దారుణంగా అయ్యాయి. నేను–డిగ్రీతో ఆపేసి ఉద్యోగాన్వేషణకు పూనుకోవలసి వచ్చింది. అక్కయ్యకు పెళ్ళి కాలేదు. నాన్న ఓ కొట్లో గుమాస్తాగా... నలుగురు పిల్లలకి ప్రయివేట్లు చెబుతూ ఎలాగో యిల్లు గడిపేవాడు.

నిరుద్యోగి పాత్ర అతివిషాదకరమని తెలిసివస్తూంది. నలుగురూ నన్ను చిన్నచూపు చూస్తూంటే–అత్త కొట్టినందుకు కాదు, తోటికోడలు దెప్పినందుకన్నట్లు వొళ్ళు మండిపోయేది. అలాటప్పుడు–

"కోపం తెచ్చుకోకు మధూ! ఎన్నాళ్ళనగలరు వాళ్ళు? నీకు త్వరలోనే ఉద్యోగం వస్తుంది." అంటూ బుజ్జగించేది అక్క.

అక్కయ్యని చూసుకుందుకు ఒకరిద్దరు వచ్చివెళ్ళారు. "మీ అమ్మాయి అందమయినది కాదు కనుక– కనీసం పదివేలయినా యిస్తే..." అని వ్రాశారు.

నాకు వొళ్లుమండి పోయింది. వాళ్ళకి కళ్లున్నాయా అసలు? అక్కయ్య అందమయినది కాదనడానికి వాళ్ళకి నోరెలా వచ్చింది?

నన్నడిగితే– ఈ ప్రపంచంలో మొదట అమ్మా తరువాత మా అక్కయ్యే అందమయినవారు. వాళ్ళెవళ్లో గుడ్డివాళ్లు. ఎందుకనో– అక్కయ్యనెంతో ఓదార్చాలనుకున్నా అమె ముందు నాకు గొంతు పెగలలేదు. కంఠంలో ఏదో అడ్డుపడిందాసమయానికామెముందు. నన్ను హైదరాబాద్ పంపింది అక్కయ్య– జీతం తక్కువని నేను సందేహిస్తూంటే. అనాడామె చెప్పిన మాటలే నిజమయ్యాయి. "కూలిన గోడలు కూలినట్లే ఉండిపోవు చిన్నా! లేచి



తీరతాయి. కష్టపడి చేసే పనికి ఫలం దక్కక పోదు."

నేను హైదరాబాద్ వచ్చిన పద్దెనిమిది నెలలకు అక్కనుంచి ఉత్తరం.

చిన్నా!

ఇక్కడ అంతా క్షేమం. నువ్వు క్షేమమని తలుస్తాము. ప్రత్యేకంగా ఏమీ లేవు కానీ- ఒక పనిగురించి నీకీ ఉత్తరం వ్రాస్తున్నాను. మొన్న నాకొక పెళ్లి సంబంధం వచ్చింది. ఎవరో మధ్యవర్తి తెచ్చాడు. వాళ్లు నన్ను చూసి ఐదువేల కట్నమూ.... రెండు వేలు లాంఛనాలూ యిస్తే చేసుకుంటామన్నారు. మొత్తం ఐదువేలకి సెటిల్ చేసేస్తానంటున్నాడు మధ్యవర్తి. ఆ ఐదువేలయినా నాన్న ఎక్కడినుంచి తెస్తాడో భగవంతుడికే ఎరుక. అమ్మా నాన్నా తెగ తొందరపడిపోతున్నారు నాకు పెళ్లి చేసేసి అత్తారింటికి పంపెయ్యాలని. గుండెలమీద గుండం ఐపోయాను నేను, వారికి సరే.... లవ్ ఎట్ ఫస్ట్ సైట్‌లా ఆ పెళ్లికొడుకుని చూసిన తొలి చూపులో- అతను తాగుబోతూ వచ్చి దుర్మార్గుడూ అయి ఉంటాడనిపించింది నా మనసుకు. పెళ్లికాకపోతే చింత లేదు కానీ- అటువంటి వాడితో మాత్రం బతకలేను జీవితమంతా. ఐతే నాకు కలిగిన అభిప్రాయాలు అనుమానాలే. వాటికి ఆధారాలు లేవు. పెళ్లికొడుకుది హైదరాబాదే .... అడ్రస్‌యిస్తున్నాను. తక్కువకట్నం.. నిరాడంబరంగా గుళ్లో పెళ్లి... ఎంత వేగం వివాహం జరిపించేస్తామా అన్నట్టున్నారు అమ్మా, నాన్నా మధ్యవర్తీ. కనుక....

ఇక ఉంటాను.

నీ అక్కయ్య

కంపెనీ పని మీద క్యాంపు వెళ్ళి వచ్చేసరికి పడి ఉంది ఉత్తరం. అంటే- వొచ్చిన వారానికి కాని నేను చూడలేకపోయాను. చూసి మాత్రం చేసిందేమిటి? రేపు చూడవచ్చులే అని బద్ధకించాను. అక్షరాల వెనుక అక్కయ్య ఆరాటాన్నీ ఆవేదననీ అర్థం చేసుకోలేక, నిండుకుండ తొణికిందంటే ఏం జరుగుతుందో ఊహించలేక. ఆనాడు ఆ ఉత్తరాన్నెదుడుగా పెట్టుకునే విశ్రాంతి తీసుకోగలిగాను. మర్నాడు కానీ ఆ అడ్రస్ పట్టుకుని బయలుదేరలేదు.

చార్‌మినార్... మదనా బిల్డింగ్స్ వెనుక చిన్నవీధి. ఆ వీధిని చూస్తేనే తెలుస్తుంది- అక్కడ మంచి వాళ్ళూ మర్యాదస్తులూ ఎంత మాత్రమూ ఉండలేరని. పెళ్ళికొడుకు పేరు చెప్పి అడగడమే తడవు...


"వొట్టి లోఫర్..." "తాగుబోతు ముండాకొడుకు..." "బండ వెధవ." "లేని వ్యసనం లేదు" "పెళ్ళాన్ని బలవంతంగా చంపేశాడు" "తాష్టుడు".

ఎందరినడిగినా భాషాభేదంతో అదే అభిప్రాయం. ఔను. నిజం ఎప్పుడూ ఒక్కటే. ఒక్కసారతన్ని చూద్దామని యింటికి వెళ్లాను. తాళం పెట్టి ఉంది.

పక్కయింటి ముసలమ్మ "రాత్రే ఎక్కడికో వెళ్లాడు హడావిడిగా యిద్దరు ముగ్గురు బంధువులని వేసుకుని..." చెప్పింది.

"ఎక్కడికి?" అత్రంగా అడిగాను మనసేదో కీడు శంకిస్తూంటే.

"తెలియదు. వాడికి పెళ్ళి కుదిరినట్లుంది" నిట్టూర్చింది ముసిలమ్మ.




## తేలని సమస్య

కొత్త రైతు: అవుని కొనాలో ట్రాక్టర్ కొనాలో తేల్చుకోలేక ఛస్తున్నాము.

పాతరైతు: ఆవుని ఎక్కి కూర్చుని పొలందున్నితే అందరూ పిచ్చి వెధవంటారు.

కొత్త రైతు: అలాగని ట్రాక్టర్ నుంచి పాలు పితకబోయినా పిచ్చి వెధవంటారు కదా మరి!

"పాపం! ఏపిల్ల పాపం పండుతూందో!"

నేనతని గురించి విన్నవాటిలో పదిశాతం నిజం ఉంటే చాలు అతను. పెళ్ళికి కాదుకదా మనిషిగా జీవించడానికే అనర్హుడు. ఇటువంటి వాడా దొరికాడు అక్కయ్యనిచ్చి పెళ్ళి చేయడానికి? నో...నా కంఠంలో ప్రాణముండగా జరగనివ్వనా పెళ్ళి అయినా ఎలా దొరికాడీ రాక్షసుడు- నాన్నకి?

నాన్నకేమీ తెలియదు. అంతా ఆమధ్యవర్తే చేసి ఉంటాడు. వెయ్యబద్ధాలాడయినా ఓ పెళ్ళి చేయమనికదా శాస్త్రం! అక్షరాలా అదే అమలు జరిపి ఉంటాడు, పెళ్లికొడుకు నరరూప రాక్షసుడనీ అతనిది చాలా చెడ్డసంస్కారమనీ చెప్పక- తన కమీషన్ కోసం ఊరికే యితరులకి ఉపకారంచేసి వినోదించేవారుండగా - తమకి కొంత లాభం ఉంటుందంటే ఎదుటివాళ్లనిండు జీవితానికి నిప్పెట్టేవాళ్ల కేంకొదువ?

అతను- మనిషికాదు, రాక్షసుడు. అది- యిల్లుకాదు, భయంకర నరకం. జరగబోయేది- పెళ్లికాదు, ఉరి. అక్కయ్య- మంగళసూత్రంతో ఉరితీయబడకూడదు. నరకంలోకి తోయబడకూడదు. ఎప్పుడూ చిరునవ్వునవ్వే అక్కయ్య- కంటిసీరొలకకూడదు. ఆమె చిరునవ్వు చెదరకుండా.. చెరగకుండా- చిరంజీవి కావాలంటే- యీ పెళ్లి ఆగిపోవాలి.

నేను ఆపెయ్యాలి. అదే నా కర్తవ్యం.

రూముకి వచ్చాను, చీకటిపడుతూంటే. నా గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి.

"టెలిగ్రామ్!"

...క్కయ్య పెళ్లి. ఆహ్వానం. ఆశ్చర్యం వెయ్యలేదు. భయంవేసింది. ఆనందం కలగలేదు, ఆందోళనా, అలజడి, ఆత్రతా. ఆలస్యమయితే ఏ ఆటంకం ఎదురౌతుందో అని తొందరగా చేసెయ్యమని ఉంటాడు పెళ్లికొడుకు. ఔను. నేరస్తులు సాధ్యమయినంత

### అంత ధైర్యమా?

'చిన్ననాటి నుంచి కూడా మా అమ్మ, నాన్న నన్ను కొట్టే వారు కాదు' చెప్పింది లక్ష్మి ప్రక్కింటి సుశీలతో.

'అవును మరి వాళ్ళ చేతులు క్షేమంగా ఉండొద్దు మరీ.' అంది సుశీల.

—ఓ. యస్. బి.
ఏలూరు

తొందరగా జరిపిస్తారు నేరాలని. ఉత్తరం చదవగానే నాకు అర్థమై ఉండాలి యీ పెళ్లికి యింతకంటె వ్యవధిస్తూ నాకాహ్వానం వొచ్చే అవకాశంలేదని. అక్కయ్యకు నేనొక్కణ్ణే తమ్ముణ్ణి. కాని- నాకూ చివరిక్షణపు ఆహ్వానమే.

పరుగుపరుగున స్టేషన్ చేరుకున్నాను.. వొట్టి చేతులతోనే. పెళ్లి ఆపించడానికి వెళ్తూ కానుకలెందుకు పట్టుకెళ్ళడం? కాని-న్యాయంగా నేను అనాబ్‌షాహీలు తీసుకువెళ్లాలి.

"హైదరాబాద్ అందమయిన అమ్మాయిలకీ అనాబ్‌షాహీలకీ ప్రసిద్ధి అని ఓ తెలుగు నవలలో చదివినప్పటి నుంచీ ఒక్కసారవి తినాలని ఉంది-" అంది అక్కయ్య. అదీకాక... యీ పెళ్ళి ఆగిపోతే మేమిద్దరమూ పండగ చేసుకోవాలి. అందుకూ అవసరమే అనాబ్ షాహీలు. కాని... ప్లాట్‌ఫారమ్ మీద గుత్తులు అమ్ముతున్నా కొనలేకపోయాను. కూత వేసి కదులుతూంది రైలు. అందుకుంటే అదృష్టమే. ప్రాణాలకి తెగించి-చివరి పెట్టెలోకి గెంతాను. నా అదృష్టం అంతవరకూ బాగుంది.

"థాంక్ గాడ్!... నన్నిలా గయితేనేం రైలులో పడేశావ్. అలాగే...నన్ను...అక్కడికి... ముహూర్తానికి కనీసం మూడు నిముషాలయినా ముందు చేర్చు. పెళ్ళి ఆపించే అవకాశం దక్కించు. అక్కయ్యా, నేనూ యిద్దరమూ నీకు అందుకు ఆ జన్మాంతమూ రుణపడి ఉంటాం."

నా మొర దేముడికి వినిపించిందో లేదో? రైలు- చాలా తాపీగా, నిదానమే ప్రధానమన్నట్లు చీమతో కూడా ఓడిపోడమే తన ధ్యేయమన్నట్లు నడుస్తూంటే- నాకోపం వచ్చేసింది. ఏడుపొచ్చేసింది.

సమయానికి చేరకపోతే- అక్కయ్య పెళ్లి ఐపోతుంది. అక్కయ్యా...నా ప్రాణం. అగ్నిగుండంలో పడిపోతుంది. ఇంకెవరూ ఆమెను దాని నుంచి బయటకు తీసి రక్షించలేరు. ఆ జీవితం అంతటితో సరి. ఈ దేశంలో తాళి- ఆడదాని జీవితం మీద శాశ్వత తీర్పు. బ్రతుకుకంటె వివాహ బంధం ముఖ్యం స్త్రీకి. అది-యిక్కడి శాసనం.

ఈ వొక్క కోరిక తీర్చు... ఇంకే మీ కోరను నిన్నెప్పుడూ... ఈ పెళ్ళి జరిగిందో- నేను- తెలిసీ-చేతులారా- నా ప్రాణం-అక్కయ్యను-హత్యచేసినట్లే. వొద్దు. నన్ను హంతకుణ్ని చేయకు... ప్లీజ్...గాడ్...ఓ గాడ్!

రైలు దిగి... పెళ్ళి పందిర వరకూ- కన్నీటితో... వేగంగా కొట్టుకునే గుండెలతో... కనిపించని దేముణ్ని కరుణించమని వేడుకుంటూనే ఉన్నాను. నేనడిందేమిటి? పెళ్ళి జరిపించడం అనే కష్ట సాధ్యమయిన కార్యంకాదే! పెళ్ళి ఆపమని. అంతే కదా. కానీ ఆ రాస్కెల్ గాడ్ - నా మొర ఆలకించలేదు.

నేను పందిట్లో అడుగు పెట్టేసరికే అక్కయ్య మెళ్ళో తాళి పడిపోయింది.

"అక్కా!" అరుస్తూ... ఆమె మీద వాలిపోయాను దుఃఖంతో గుండె పగులుతూంటే, కన్నీటితో తడిసిపోతూ.

"రైలు లేటాబాబూ? ఏంచేసేది? నీకయినా ముందుగా తెలియపరచడానికి వ్యవధి లేకపోయింది. ఒక్కగానొక్క తమ్ముడివి. నువ్వు కూడా లేకుండానే పెళ్లి చేసుకోవలసి వస్తుందని ఎంత కుమిలిపోయిందో! నీ కోసం ఎంత ఆత్రంగా చూసిందో ఆ క్షణం వరకూ.. మమ్మల్ని క్షమించు.. పరిస్థితులు.." అనేశారు అమ్మా నాన్న. నేను వినిపించుకోలేదు.

అక్కయ్య ముఖం చూడలేకపోతున్నాను నాకు నేనే పరమపాపాత్ముడిలా తోస్తున్నాను. నన్నెంతో అభిమానించే అక్కయ్యకు నేను చేసిందేమిటి? ఏ మాత్రం ముందు రాగలిగినా... అక్కయ్య కేం చెప్పేది?

"ఫరవాలేదు. నిజంగా మనుషులు నిమిత్త మాత్రులే. తలచేది మనిషి.. జరిపించేది దేవుడు. ఇది చాలా నిజం. విడిదికి వెళ్లి బావగారిని చూసిరా. లేకపోతే బాగుండదు-" అందామె నన్ను ఓదార్చుతూ.

నాకు తెలిసిన భయంకరమయిన నిజాలు.. బావగారి గురించి.. ఆమెకు చెప్పడం మంచిదో చెప్పకపోవడం మంచిదో తేల్చుకోలేకపోయాను. విడిదికి వెళ్లాను. కోవెలలోనే మరో వేపుందది. పొట్టనిండా పురుగులుండే మేడి పండు కూడా పైకి బాగా ఉంటుంది. బావగారూ-పైకి మనిషిలా కనిపిస్తున్నారు. అతని ముందు- అతి తక్కువ సేపు.. అతి తక్కువ మాటలలో గడిపి- బయట పడ్డాను.

అమ్మానాన్నల ముఖాలలో అంతులేని ఆనందం.. ఆడపిల్ల పెళ్లిచేసేసి తెరిపిన పడ్డామని కాబోలు. కాని వాళ్ళకి నిజం తెలియదు- బంగారపు కత్తి అని పీక కోసుకున్నట్లు- కట్నం తక్కువని అమ్మాయిని ఒక దౌర్భాగ్యుడికి కట్టబెట్టారనీ కత్తుల బోనులోకి పంపుతున్నారనీ. ప్రయోజనం లేదు యిప్పుడు చెప్పి. చేతులు.. జీవితాలు కాలిపోనే కాలిపోయాయి. అప్రియమయిన నిజం కనుకనే అక్కయ్యకూ చెప్పలేదు. ఎందుకు వ్యర్థంగా ఆమెను భయపెట్టడమూ, బాధ పెట్టడమూ? నేను హైదరాబాద్‌లోనే ఉంటాను కనుక వాళ్లని చూస్తూ ఉండవచ్చు తరచుగా. అవసరమైతే దేహశుద్ధి చేసయినా బావగారిని మనిషిని చెయ్యాలని నిర్ణయించుకున్నాను. కాని... అక్కడా నన్ను మోసమే చేశాడు దేవుడు. అక్కయ్య హైదరాబాద్ వచ్చేలోగానే-నాకు చిన్న ప్రమోషన్ లాటిది యిచ్చి విశాఖపట్నం బదిలీచేసింది కంపెనీ. తప్పేదేముంది! విశాఖపట్నం వచ్చినా అక్కయ్య మంచితనానికి సంస్కారానికీ పరివర్తన చెందుతాడేమో? ఆశ. అంతలోనే అనుమానం... 'తివిరి యిసుమునతైలంబు' పద్యం

(తరువాయి 72వ పేజీలో)

విడుదలైనవి!
లవ్ మ్యాజిక్......శ్యాంబాబు....15-00
రుద్రనేత్రం......N.S.నాగిరెడ్డి....15-00
మరోప్రేమబంధం....N.భారతీదేవి....14-00
త్వరలో!
టెర్రర్..టెర్రర్......శ్యాంబాబు
మృత్యుదీపం......N.S.నాగిరెడ్డి
శ్రీవెంకటేశ్వర పబ్లికేషన్స్

జ్యోతిషం
నిలకడలేని ప్రపంచంలో స్థిరత్వాన్ని కాంక్షించేది జీవితం. ఆధునిక శాస్త్రీయ పద్ధతులలో మీ భవిష్యత్తును తెలుసుకోడానికై "ఎస్ట్రొలాజికల్ రీసెర్చి ఇన్‌స్టిట్యూట్, 18, జర్నలిస్టు కాలనీ హైదరాబాద్-84" కు రాయండి. ఫోన్-88570.

(69వ పేజీ తరువాయి)

జ్ఞాపకం వొచ్చేది. నిరాశ. భయం.

ఉత్తరాలు రాయడం మొదటి నుంచీ అల వాటు లేదు.

"ఉత్తరం వ్రాయలేదంటే- క్షేమమే అని సరిపెట్టుకోడమే." అని నవ్వేసింది అక్కయ్య. "ఉత్తరం వచ్చిందంటేనే కంగారు పడాలి."

నిజమే. ఈ రోజుల్లో ఉత్తరాలు కూడా సామాన్యులకి లగ్జరీయే. నేను అప్పుడప్పుడు ఉత్తరాలు వ్రాసినా అక్కయ్య నుంచి జవాబు ఉండేది కాదు. తరువాత ఒకసారి యింటికి వచ్చింది. నేనూ వెళ్లాను.

అక్కయ్య ఏమి బాగు లేదు. చిక్కిపోయింది. నల్లబడిపోయింది. కళ్ళ కింద చిన్న చిన్న సున్నాలు.

"ఏమిటలా ఐపోయావ్?" ఆత్రంగా... బాధగా అడిగాను.

"ఆడవాళ్ళు... పెళ్ళయ్యాక... అంతేలే. నా మాటకేంకాని... నువ్వు ఎప్పుడు పెళ్ళి చేసుకుంటావ్?"

. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .

"ప్రమోషన్ వచ్చింది. జీతం పెరిగింది. వయసూ ఉంది. ఇంకా ఆలస్యం దేనికి? ఎన్నాళ్లు వండుకుంటావు?" అంటూ మార్చేసింది.

ఎందుకో నాకంటే పెద్దదయిన అక్కయ్యను సూటిగా- "నీ సంసారం ఎలా ఉంది? బావగారు నిన్ను ఎలా చూసుకుంటారు?" అని అడగడానికి సిగ్గూ మొహమాటమూ వేశాయి. కాని...నాకేమిటో భయంగానే అనిపించింది అక్కయ్యని చూస్తూంటే. నాకు త్వరలో మేనల్లుడినో మేన కోడలినో యివ్వబోవడమే ఆమె చిక్కిపోవడానికి కారణమేమో అనుకున్నాను.

తరువాత.. యిప్పుడిలాగ టెలిగ్రామ్! ఈ మధ్య కాలంలో నాపరిస్థితి ఉద్యోగరీత్యా చాలా మెరుగయింది. ఇప్పటి జీతంలో అక్కయ్యని పోషించడం నాకు కష్టమేమీ కాదు.

"ఎక్కడా సంపెంగలు కానీ అనాసపళ్లు కానీ రాలేదండీ.." రాజమండ్రి స్టేషన్ రైలు కదులుతూంటే అన్నాడు ఆయన. నాకు భయంగా.. సెంటిమెంటల్‌గా అనిపించింది. అప్పుడు-అనాబ్‌షాహీలు; యిప్పుడు సంపెంగలూ, అనాసలూ. అప్పుడూ చివరి క్షణాలలోనే అందింది రైలు. ఇప్పుడూ రైలు ఇలాగే చాలా నెమ్మదిగా నడిచింది.ఏం జరగబోతూంది? అవతల చీకటి దట్టమౌతూంది. కళ్లు మూసుకున్నా నిద్రరాదు. హృదయం నిండా ఒకటే ఆత్రత.

ఎలాగయితేనేం, రైలు నాంపల్లి చేరింది- పర్నాడు ఉదయానికి. ఆటోలో అక్కయ్య యింటికి బయలుదేరాను. ఒకప్పుడు నేను తిరిగిన పరిసరాలు. అయినా వాటిని చూడబుద్ధి కావడంలేదు. ఆటో ఆగడ మేమిటి, దిగిపరుగెత్తాను. నాకు భయంగా ఉంది ఎటువంటి దృశ్యం చూడవలసివస్తుందో అని. కాళ్లు వణుకుతున్నాయి ఎటువంటి వార్త వినాలో అని. ఆ యింటి ముందుకు వచ్చేసరికి...కటిక నేలమీద.. వాకిట్లో.. పడుంది అక్కయ్య దీనంగా.ఆమె వంటినిండా గాయాలు తాజాగా.. చూడలేక పోయాను.

"అక్కా!" దిక్కులు పిక్కటిల్లేలా అరిచాను- ఆమె మీద పడి. ఆ రాక్షసుడితో ఆమె గడిపిన జీవితానికి నిదర్శనాలుగా ఆమె శరీరం నిండా గాయాలూ.. వాతలూ.. మచ్చలూ. చూడలేకపోయాను.

"ఎంత పని జరిగింది!.. నేను కొంచెం ముందు రాగలిగి ఉంటే.. నిన్నలా నిర్జీవంగా చూడవలసివచ్చేది కాదు. నువ్వు నాకు దక్కేదానివి. నిన్ను నిర్భాగ్యుణ్ని చేసి.. తొందర పడి. వెళ్లిపోయావా అక్కా!" ఏడిచాను గుండె లవిసిపోయేలాగ.

"ఏడవకు బాబూ!.. ఏడవకు. పోయినోళ్లు మంచోళ్లు. ఆయమ్మ కష్టాలు తీరిపోయాయని సంతోషించాలంతే. ఎంత ఏడిస్తే మాత్రం పోయినోళ్ళు తిరిగొస్తారా? ముందు జరగవలసినది చూడు. విచారించకు. ఓ విధంగా ఆ యమ్మ సుఖపడింది చచ్చిపోయి. ఆ ఛండాలుడెంత కాల్చుకు తిన్నాడని యీ మూడేళ్ళూ... సీతమ్మ వారి కంటె ఎక్కువ కష్టాలు పడింది సుగుణమ్మ... చివరకా సీతమ్మ తల్లిని పొట్టన పెట్టుకున్నాడు దుర్మార్గుడు-"

"అవ్వా! ఎందుకు కొట్టేవాడతను మా అక్కయ్యని?"

"సిగ్గు... లజ్జ... పౌరుషం లేని మగాడు పెళ్ళాన్ని కొట్టడం కంటె చెయ్యగలిగేదేముంది? ఆడది సంపాదించాలి, తను తినాలనుకునే మగాడితో ఆ ఆడదానికంతా నరకమే. పోనీ ఆయమ్మ తెచ్చిందానితో తృప్తి పడేవాడా? కాలుమీద కాలేసు క్కూర్చుని- సారా సీసాలు పట్రా... మిల్ట్రీ భోజనం పట్రా... లేకపోతే... అంటూ చావ బాదేవాడు. పగలూ రాత్రీ మిషను కుడుతూనే ఉండేది సుగుణమ్మ. ఆడది ఎంత రెక్కలు ముక్కలు చేసుకుంటే మాత్రం- మొగుడి సారా సీసాలకి, సానిముండలకి, మిల్ట్రీ భోజనాలకి సంపాదించి అందించగలదా?"

"అంటే... అతను..."

"పని దొంగ. వొళ్ళు బద్ధకం... పైసా సంపాదించే వాడు కాదు సరికదా... సుగుణమ్మని ఆడితే ఇడితే అని చంపుకుతినేసేవాడు. చేతిలో ఏదుంటే దానితోనే ముందూ వెనకా చూడకుండా కొట్టేవాడు. జుత్తు పట్టుకువొంచి దభీదభీమని వెన్ను మీద పిడిగుద్దులు గుద్దేవాడు. తాగొద్దని కాళ్ళ మీద పడితే కాలికొద్దితన్నేవాడు. బి. ఎ. చదివా రావు, మో ఆ అమ్మ బాధలు చూడలేక- ఇలాటి మగాడితో ఏం కాపరం చేస్తావు కానీ పుట్టింటికి పో... నీ కష్టంతో నీకు దినం తీరకపోదు- అని నేను చెబితే కూడా వినుకుంది కాదు. వాడ్ని చేతిలో నూడే యోగం ఉంటే- ఎవరిమాటేనా ఎందుకు వింటుంది? ఐనా... బాబూ... పిల్లనిచ్చు కున్నాక ఒక్కసారేనా ఆడకూతురెలా ఉందో అని తిరిగి చూడక పోతిరి..."

"ఇలా వుందని-ఒక్క ఉత్తరమ్ముక్కైనా రాయలేదు. మాటమాత్రమయినాఅనలేదు..." ఏడుస్తూ అన్నాను.

"సుగుణమ్మంతే. నిండుకుండ. ఎంత దుఃఖమయినా గుండెల్లో దాచీసుకోడమే తప్ప బయట పడదు. మొగుడంత రాసి రంపాన పెడుతున్నా-పక్కనున్న నాతోనే ఒక్క మాట చెప్పేది కాదు..."

"అటువంటి వాడు... పెళ్లెందుకు చేసుకున్నాడు?" వెక్కిపడుతూ అడిగాను. "పెళ్లామంటే కట్నంతో వొస్తుంది. ఆ డబ్బులతో కొన్నాళ్ళు మస్తుగా తిని చిత్తుగా తాగి-తిరగొచ్చు. ఆడదే ఆ చాకిరీ యీ చాకిరీ చేసి కూడు సంపాదించి పెడుతుంది. కొడితే పడుతుంది. తిడితే పడుతుంది..." ఆ మాత్రం తెలియదా అన్నట్లు చూసిందవ్వ.

గుండెలు మండిపోతూంటే... కసిగా అనుకున్నాను- "నీచుడు!"

చిన్న ఆలస్యం ఆనాడు అక్కయ్యనే నికృష్టుడి వాతపడేస్తే-యీనాడు మృత్యువు వాత పడేసింది.

"ఎక్కడికి బాబూ? శవాన్ని దహనం చేయించవూ?"

"అతనేడీ?"

"తాగి-ఎక్కడో దొర్లుతూంటాడు."

"ముందు వాడిని పోలీసులకప్పగించి తరువాత అక్కయ్య శవాన్ని దహనం చేస్తాను. అప్పుడే అక్కకి ఆత్మశాంతీ నాకు మనశ్శాంతి."

"బాబూ!"

"ఔనవ్వా... వీలయినంతవరకూ నీచులని ఏరిపారెయ్యాలి. లేకపోతే సమాజం మరింత కలుషితమైపోతుంది" అని బయలుదేరాను స్టేషన్‌కి.

*